## క్లుప్తంగా

### బీమా పథకాలను వినియోగించుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మహిళా సంఘాల ప్రతినిధులు

**కుల్కచర్ల:** మహిళా సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జీవిత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంతారం మహిళా సమాఖ్య సీసీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంతారం గ్రామంలో మహిళా సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష యోజన వంటి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### చైతన్య మాస్టర్‌కు నివాళి



చైతన్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాము, విద్యార్థులు

**ఆమనగల్లు:** ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన కొరియోగ్రాఫర్ చైతన్య మాస్టర్‌కు పట్టణంలోని డీకే పీఎస్ డ్యాన్స్ అకాడమీలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. చైతన్య చిత్రపటానికి లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పీ రాము పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. డ్యాన్స్ అకాడమీ కొరియోగ్రాఫర్ ప్రభుశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

### కాలనీల్లో సమస్యలు పరిష్కరించండి



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**తలకొండపల్లి:** మండల కేంద్రంలోని మాదిగ కాలనీల్లో నెలకొన్ని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్ పూలే డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపీఓ రఘుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే కాలనీలు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీరు మాదిగ వాడల్లోకి చేరి గుంతల్లో నిలుస్తోందని తెలిపారు. కాలనీల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు శ్రీను, మహేష్, రామ్‌చరణ్, బన్నీ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### అమ్రాయి చెరువు మరమ్మతులు పూర్తిచేస్తాం

- ఇరిగేషన్ ఎస్సీ సత్యనారాయణరెడ్డి

**తలకొండపల్లి:** కోతకు గురైన చీపునుంత అమ్రాయి చెరువు పనులను నెలాఖరులోగా పూర్తి చేస్తామని ఇరిగేషన్ ఎస్సీ సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఈఈ శ్రీకాంత్‌తో కలసి చెరువును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం ఈ వాగు కోతకు గురైందని తెలిపారు. గతంలో కట్ట మరమ్మతులకు రూ. 95లక్షలు మంజూరు అయ్యాయని, ఆ నిధులను కోతకు గురైన ప్రాంతాన్ని బాగు చేయడానికి వినియోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రమేష్ నాయక్, సర్పంచ్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

### రెగ్యులరైజ్ చేయండి

**ఆమనగల్లు:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మహేశ్వరం డివిజన్ అధ్యక్షుడు జావిద్ కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారానికి 12వ రోజుకు చేరుకుంది. సమ్మెలో పంచాయతీ కార్యదర్శులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తంచేశారు. సమ్మెకు బహుజన సమాజ్‌పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు రమేష్, రాము, మురళీమోహన్, శివకుమార్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉరేసుకుని వ్యక్తి మృతి

**చైతన్యపురి:** చెట్టుకు ఉరేసుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ ఎ.కృష్ణయ్య కథనం ప్రకారం.. బుధవారం దుర్వాసన వస్తోందని మూసీ సమీపంలో వాకింగ్ చేస్తున్న కొందరు అక్కడి సిబ్బందికి తెలిపారు. పరిసరాల్లో పరిశీలించగా మోహన్‌నగర్ శ్మశానవాటికలో ఓ వ్యక్తి చున్నీతో చెట్టుకు ఉరేసుకుని చనిపోయి ఉన్నాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు తరలించారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# సత్తాచాటిన ప్రభుత్వ విద్యార్థులు


తులసి (946)


మహేశ్ (932)


సాత్విక (981)


ఆశ్రిత (981)


స్పందన (976)


లీనా (460)


అఖిల (423)


వినయ్ (971)


సాయిచరణ్‌తేజ (971)


అను (975)


పావని (906)


సోని (983)


జ్యోతి (921)


సింధూజ(435)


ఐశ్వర్య (456)


మోహారం (453)

**ఆమనగల్లు:** ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు 68 శాతం ఉత్తీర్ణత సాధించారు. 133 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 91 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 151 మంది విద్యార్థులకు గాను 54 మంది ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపల్ అనసూయ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీలో ఏదుల స్నేహ 899 మార్కులు, బైపీసీలో తులసి 946 మార్కులు, సీఈసీలో మహేశ్ 932 మార్కులు అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో రాజేశ్వరీ 450 మార్కులు, సీఈసీ విభాగంలో శివ 460 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో..**

**ఇబ్రహీంపట్నం:** మంగళవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాల్లో గురుకుల విద్యాలయాలు టాప్‌లో నిలిచాయి. నల్లకంచెలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (బాలికల)లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 96 శాతం, ద్వితీయ సంవత్సరంలో 96 శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సాత్విక 981 మార్కులు, అశ్రిత 981 మార్కులు, బైపీసీలో స్పందన 976 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో లీనా 460 మార్కులు, బైపీసీలో అఖిల 423 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

**టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (బాలుర)లో.....**

ఇబ్రహీంపట్నంలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 66 శాతం, ద్వితీయ సంవత్సరంలో 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం సీఈసీలో తిరుపతి 486, మహేశ్ 479, తరణ్ 449 మార్కులు, ఎంఈసీలో రాంచరణ్ 478, యోనా 461 మార్కులు పొందారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో సాయిచరణ్‌తేజ 971, వినయ్ 971, సచిన్‌స్వరాజ్ 967 మార్కులు, ఎంఈసీలో లక్ష్మణ్‌గౌడ్ 962, సిద్దార్థ 951, ఈశ్వర్ దుర్గాప్రసాద్ 951 మార్కులు సాధించి కాలేజీ టాపర్లుగా నిలిచారు.

**ఫలితాల్లో వెనుకబడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల**

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వెనుకబడింది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 105 మంది విద్యార్థులు హాజరుకాగా 20 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపుల నుంచి 97 పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణత పొందారు. అయితే ఒకేషనల్ గ్రూప్‌ల్లో మాత్రం ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి. 114 మంది విద్యార్థులు ఫస్ట్ ఇయర్ పరీక్షలకు హాజరు కాగా 75 మంది, సెంకడ్ ఇయర్‌లో 138 మంది పరీక్షలకు హాజరుకాగా 102 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**హయత్‌నగర్ ప్రభుత్వ కళాశాలలో..**

**హయత్‌నగర్:** మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో హయత్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. కళాశాలలో సెకండియర్ బైపీసీ చదువుతున గొడిశాల సోని 983 మార్కులతో టాపర్‌గా నిలిచారు. సీఈసీలో పావని 923 మార్కులు సాధించగా అదే గ్రూపులో జొనాతన్ 913 మార్కుల సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు.

**మోడల్ స్కూల్‌లో....**

మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో అనూష (450) మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో 96 శాతం ఉత్తీర్ణత సాధించగా బైపీసీలో పూజ (965) మార్కులు సాధించింది.

**కేజీబీవీలో...**

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణ సాధించారు. మొదటి సంవత్సరంలో ఐశ్వర్య (ఎంపీహెచ్‌డబ్ల్యూ) 456 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. మోహారం 453 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.

**శభాష్ శివకుమార్..**

**తలకొండపల్లి:** మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేద సిద్దు, సువర్ణల దంపతుల కుమారుడు శివకుమార్ ఇంటర్మీడియట్‌లో 942 మార్కులు సాధించి అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నాడు. వికారాబాద్ జిల్లా పరిగి రెసిడెన్షియల్ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివి 942 మార్కులు సాధించాడు.

### ఆదర్శ విద్యార్థులు ప్రతిభ..

**ఇబ్రహీంపట్నం రూరల్:** ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్.. ఎంపీసీలో అర్జున్ 418, బైపీసీలో వై.శ్రీవాణి 394 మార్కులు, సీఈసీలో నందిని 385 మార్కులు, ఎంఈసీలో అంజలి 304 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ అను 975 మార్కులు, బైపీసీలో పావనీ 906 మార్కులు, సీఈసీలో భావన 911, ఎంఈసీలో చరణి 773 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఆర్ట్స్ విద్యార్థులు 51 శాతం, సైన్స్ విద్యార్థులు 70శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో ఆర్ట్స్ విద్యార్థులు 58శాతం, సైన్స్ విద్యార్థులు 78శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ లావణ్య తెలిపారు.

### మంచాల మండలంలో..

**మంచాల:** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 97శాతం ఉత్తీర్ణత సాధించి మంచాల ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరంలో 85శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం 97శాతం ఉత్తీర్ణత సాధించింది. తిప్పాయి గూడ గ్రామానికి చెందిన వట్టి జ్యోతి (ఎంపీసీ) ద్వితీయ సంవత్సరం 921 మార్కులు సాధించింది. అదే విధంగా ఆరుట్ల గ్రామానికి చెందిన ఇంద్రోజు సింధూజ (ఎంపీసీ) మొదటి సంవత్సరం 435 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు.

### ఉప్పరిగూడలో కంటి వెలుగు శిబిరం

**ఇబ్రహీంపట్నం రూరల్:** కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అంధత్వ నివారణలో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందన్నారు. మెడికల్ అధికారి డాక్టర్ పూనం, మౌనిక, సూపర్‌వైజర్లు వెంకట్ రాజు, జానకమ్మ, ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గోపాల్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

### అన్నదానం

**ఆమనగల్లు:** ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ చెన్న కిషన్‌రెడ్డి కూతురు హరిత, ధీరజ్‌రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని లయన్సస్ క్లబ్ జోన్ చైర్మన్ రాంరెడ్డి ప్రారంభించారు. 450 మందికి అన్నదానం చేశారు. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, జిల్లా చైర్మన్ రమేశ్, సభ్యులు పాల్గొన్నారు.

### రాజ్యాంగంపై అవగాహన అవసరం



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**మంచాల:** ప్రతి పౌరుడికి ప్రభుత్వం తరుపున భారత రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం మంచాల తహసీల్దార్ అనితకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. దేశంలోని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఆనంద్, ప్రదీప్, రవీందర్, శివ, లింగం, చరణ్ పాల్గొన్నారు.

# మాసబ్ చెరువు రీసర్వే చేపట్టాలి

చెరువు వద్ద అఖిలపక్షం నాయకుల ధర్నా



మాసబ్ చెరువు వద్ద ధర్నా చేపడుతున్న నాయకులు

**తుర్కయంజాల్:** మాసబ్ చెరువును వెంటనే రీ సర్వే చేపట్టి చెరువులో డంప్ చేస్తున్న మట్టిని తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిలపక్ష నాయకులు, చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చెరువు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ.. కోర్టు ఉత్తర్వులను అడ్డుపెట్టుకుని కొందరు వ్యక్తులు యథేచ్ఛగా రాత్రివేళల్లో మట్టిని డంప్ చేస్తున్నారని, వారసత్వ సంపదగా వస్తున్నటువంటి చెరువును కళ్ల ముందే అన్యాక్రాంతం చేస్తుండటం బాధాకరమైన విషయం అని అన్నారు. మూడేళ్ల క్రితం వరకు సరైన వర్షాలు కురవకపోవడంతో నీరు తక్కువ మొత్తంలో ఉండేదని, వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువు నిండి పూర్వవైభవాన్ని సంతరించుకుందని అన్నారు. భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకుని చెరువు పరిరక్షణ కొరకు ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతోనే చెరువులో మట్టిని డంప్ చేస్తున్నారని అన్నారు. స్థానిక అధికారులు స్పందించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రమావత్ కళ్యాణ్ నాయక్, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కౌన్సిలర్ మంగమ్మ, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సునీల్, మల్లేశ్, సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాంచందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్త అశోక్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రమేష్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**కడ్తాల్:** మండల పరిధిలోని రావిచేడ్ గ్రామానికి చెందిన మార్లెళ్ల వెంకటమ్మ మంగళవారం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని స్థానిక ఎంపీటీసీ బొప్పిడి గోపాల్ పరామర్శించి ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్, నాయకులు ఈశ్వరయ్య, శ్రీరాములు, నర్సింహ, కృష్ణయ్య, యాదగిరి, సాయికుమార్ స్వామి, శ్రీకాంత్ ఉన్నారు.

**జీఎంఆర్ మహిళా ఉద్యోగికి సాయం..**

**అబ్దుల్లాపూర్‌మెట్:** అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో జీఎంఆర్ సంస్థలో గత కొంతకాలంగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సీఐ మన్మోహన్, ఎస్ఐలు మన్మథకుమార్, కరుణాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, కిషన్‌నాయక్, విక్రమ్‌రెడ్డి మంగళవారం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.35వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**వివాహానికి ఆర్థికసాయం..**

**యాచారం:** మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన దేవుజీ కూతురు స్వాతి వివాహానికి ఆ గ్రామ ఎంపీటీసీ దంపతులు జ్యోతి, అరవింద్ మంగళవారం ఆర్థికసహాయం చేశారు. రూ.5వేల విలువజేసే పట్టుచీర, క్వింటాల్ బియ్యం అందజేశారు. ప్రతి పేదవాడి కూతురి వివాహానికి ఆర్థికసహాయం అందజేస్తామని తెలిపారు.

**మిత్రుడి కుటుంబానికి...**

**మంచాల:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పల్లె ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అతడితో పాటు కలిసి పదవ తరగతి చదివిన మిత్రులు మంగళవారం ఆర్థికసహాయం అందించారు. ఆగాపల్లిలోని ప్రవీణ్ కుటుంబ సభ్యులను కలిసి రూ.15వేల నగదు, క్వింటాల్ బియ్యం అందించారు. ప్రవీణ్ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని వారు కోరారు. మిత్రులు.. లింగం, శ్రీనివాస్, నాగరాజు, గణేష్, శివ, సుమన్, ప్రమోద్, విజయ్ ప్రసాద్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



1990-91 జెడ్పీహెచ్ఎస్ బ్యాచ్ విద్యార్థులు

**తలకొండపల్లి:** మండల పరిధిలోని వెల్జాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు మంగళవారం హైదరాబాద్ జిల్లెలగూడలోని సహస్ర కన్వెన్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో, వృత్తుల్లో స్థిరపడినవారు తమ కుటుంబ సభ్యులతో తరలివచ్చి సందడి చేశారు. అప్పట్లో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శేఖర్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, చంద్రశేఖర్, రవీందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, జ్యోతి, అనురాధ, పర్వత్‌రెడ్డి, జగత్‌రెడ్డి, ప్రభుకుమార్, రవీందర్‌రెడ్డి, రామస్వామిగౌడ్, ప్రభుకుమార్, సుధాకర్‌రెడ్డి, జానకీరాములుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీలత పాల్గొన్నారు.

# సంక్షేమంలో దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- ముద్విన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఆమనగల్లు: ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కడ్తాల్:** రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదే విధంగా 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ గుప్తా, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు ద్వారా పంట పెట్టుబడి సాయం, ప్రమాద బీమా, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

**మినీ వాటర్ ప్లాంట్ ప్రారంభం..**

మండల పరిధిలోని న్యామతాపూర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గ్రామంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డితో కలిసి మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే, కడ్తాల్–షాద్‌నగర్ రోడ్డు నుండి మక్తమాధారం వేణుగోపాల స్వామి ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి రూ.10 లక్షల ప్రొసీడింగ్‌ను సర్పంచ్ సులోచన సాయిలు, ఎంపీటీసీ మంజుల చంద్రమౌళికి అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఏఓ శ్రీలత, ఏడీ శ్రీనివాస్, ఏఈ నరేందర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సత్యం, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, సులోచన, యాదయ్య, సుగుణ, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, మంజుల, ఉప సర్పంచ్‌లు వినోద్, బండి గణేశ్, నాయకులు రాజేందర్‌యాదవ్, జంగయ్య, మహేశ్, సేవ్యా, పాండు, మహేందర్‌గౌడ్, రాజునాయక్, శ్రీనుగౌడ్, ఏఈవో అభిలాష్, పీఏసీఎస్ సిబ్బంది దేవేందర్, పద్మాకర్ తదితరులు ఉన్నారు.

**మిల్లర్లు సహకరించాలి..**

**ఆమనగల్లు:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సూచించారు. వరిధాన్యం కొనుగోలు విషయంలో రైస్‌మిల్లర్లు సహకరించాలని ఆయన కోరారు. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గంప వెకంటేశ్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, తహసీల్దార్ జ్యోతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యం, సీఈఓ దేవేందర్, రైస్‌మిల్లర్లు కరుణాకర్, యాదయ్య, విష్ణువర్ధన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆమనగల్లులో ధోబీఘాట్ల నిర్మాణానికి రూ.కోటి మంజూరుకాగా దీనికి సంబంధించిన ఉత్తర్వుల కాపీలను ఎమ్మెల్యే.. రజక సంఘం నాయకులకు అందించారు.

### ఈజీఎస్ పనుల తనిఖీ

**ఆమనగల్లు:** ఈజీఎస్ కింద చేపడుతున్న పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి సూచించారు. మండలంలోని మంగళపల్లి గ్రామంలో మంగళవారం ఈజీఎస్ పనులను ఆయన తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రతకు ఇబ్బందులు కలుగకుండా కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని అనంతరెడ్డి సూచించారు. పనిప్రదేశంలో వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## ధోబీఘాట్లకు నిధుల మంజూరుపై హర్షం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

**ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చిత్రపటాలకు రజకసంఘం ఆధ్వర్యంలో మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఆమనగల్లు పట్టణంలో రజకుల సౌకర్యార్థం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ధోబీఘాట్ల నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేయించారు. దీంతో స్థానిక పట్టణంలోని జాతీయ రహదారిపై రజకసంఘం ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రజక సంఘం నాయకులు ఆనంద్, తిరుపతయ్య, జగన్, యాదయ్య, లింగం, నర్సింహ, యాదయ్య, అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలను విజయవంతం చేద్దాం

అధికారులతో ఎంపీపీల సమీక్ష

**యాచారం:** మండల స్థాయిలో యువతీయువకులు ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడలకు సబంధించి ఎంపీపీ కొప్పు సుకన్య మంగళవారం తన చాంబర్‌లో జెడ్పీటీసీ జంగమ్మ, తహసీల్దార్ సుచరిత, ఎంపీడీఓ విజయలక్ష్మీ, మండల పంచాయతీ అధికారి ఉమారాణి, మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డితో సమీక్ష నిర్వహించారు. 15 ఏళ్ల నుంచి 36 ఏళ్లున్న మండల పరిధిలోని యువతీయువకులు ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తమ ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. రన్నింగ్ 100 మీటర్, 400 మీటర్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి ఆటలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యువజన సంఘాల సభ్యులు క్రీడా పోటీలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని ఎంపీపీ కోరారు.

**పేర్లు నమోదు చేసుకోవాలి...**

**కడ్తాల్:** సీఎం కప్–2023లో భాగంగా మండల స్థాయిలో వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్.. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి జెడ్పీటీసీ దశరథనాయక్, ఎంపీడీఓ రామకృష్ణ, ఏంఈవో సర్దార్‌నాయక్, ఐకేపీ ఏపీఎం రాజేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళతోపాటు మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, పీఈటీలు అధికారులు హాజరయ్యారు. ఈనెల 15 నుండి 17వరకు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించనున్నారు. పోటీల్లో పాల్గొనేవారి వయస్సు 15 నుండి 36 సంవత్సరాల్లోపు ఉండాలని అన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం వరకు పీడీ చంద్రమోహన్, పీఈటీ చంద్రమోహన్ (9985147485, 9441221649)ను సంప్రదించాలని సూచించారు.

**మూడు రోజులపాటు పోటీలు..**

**ఆమనగల్లు:** ఆమనగల్లు మండలంలో ఈనెల 15 నుంచి 17 వరకునిర్వహించే సీఎం కప్–2023 క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఆమనగల్లు ఎంపీపీ అనిత కోరారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మంగళవారం క్రీడోత్సవాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 3 రోజుల పాటు క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్, తహసీల్దార్ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, ఎంఈఓ సర్దార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.